వేపాడలో పుడమి వెంచర్‌పై ఆరోపణలు!

రెవెన్యూ భూములపై భారీ లేఅవుట్ మోసాల ఆరోపణలు

విశాలాంధ్ర-వేపాడ: వేపాడ మండలంలో పుడమి వెంచర్ పేరుతో భూముల కొనుగోలు-అమ్మకాల వ్యవహారం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం, పేరున్న రియల్ ఎస్టేట్ సంస్థలా చూపిస్తూ కొంతమంది వ్యాపారులు లేఅవుట్లు ప్రతిపాదించగా, అనేక మంది కొనుగోలుదారులు నమ్మకంతో పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. అయితే కొనుగోలు చేసిన భూముల అసలు స్థానాలు స్పష్టంగా తెలియకపోవడంతో బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కరకవలస, జాకేరు రెవెన్యూ పరిధుల్లో సర్వే నంబర్లను చూపిస్తూ లేఅవుట్లు విడుదల చేసినట్లు,మాట్లాడు కుంటున్నారు. పటాలు, కరపత్రాలు ఇచ్చినప్పటికీ, వాస్తవ భూములు చూపకపోవడంతో అనుమానాలు వెల్లువెత్తినట్లు బాధిత వర్గాలు వాపోతు న్నాయి. అదే పేరుతో ఉన్న దేశవ్యాప్త పుడమి సంస్థకు ఈ వెంచర్‌కు సంబంధం లేదని తెలిసిన తర్వాత సమస్య మరింత వెల్లివిరిసినట్లు తెలుస్తోంది. బాధితుల వివరాల ప్రకారం, కొన్ని సర్వే నంబర్లలో సంస్థ యాజమాన్యానికి తక్కువ స్థలమే ఉండగా, లేఅవుట్లలో మాత్రం విస్తారమైన స్థలాలను చూపినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని డాక్యుమెంట్లకు ప్రస్తుత సర్వే కార్యాచరణలో పొంతన లేకపోవడంతో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ పరిణామాల నేపథ్యంలో బాధితులు ఇటీవల సిబిడిని ఆశ్రయించినట్లు తెలుస్తోంది.తమ వద్ద ఉన్న పత్రాల ఆధారంగా భూముల నిజ స్థితిని సర్వే చేయించుకోవాలని సూచించడంతో, బాధితులు ప్రైవేట్ సర్వేయర్ ద్వారా గత రెండు రోజులుగా భూ సర్వే చేపట్టినట్లు తెలిసింది.సర్వే ఫలితాలు డాక్యుమెంట్లతో సరిపోలకపోవడం బాధితులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. రిటైర్మెంట్ తర్వాత వచ్చిన సొమ్ముతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు సహా అనేక మంది కొనుగోలుదారులు ప్రస్తుతం తీవ్ర నిరాశలో ఉన్నారు. కొనుగోలు ప్రక్రియలో భాగమైన బ్రోకర్లు, ప్రతినిధులు ప్రస్తుతం అందుబాటులో లేరని బాధితులు చెబుతున్నారు. న్యాయం జరుగుతుందన్న ఆశతో సిబిడిపై వారు నమ్మకం ఉంచినట్లు పేర్కొంటున్నారు. మొత్తం వ్యవహారంపై సంబంధిత అధికార సంస్థలు విషయాన్ని సేకరించి పరిశీలిస్తున్నాయి. రెవెన్యూ రికార్డులు, సర్వే వివరాలు, కొనుగోలు డాక్యుమెంట్లపై స్పష్టత వచ్చిన తరువాత వాస్తవ పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికంగా అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి.

ఉత్తమ ఫలితాల సాధనకొరకు ప్రణాళిక బద్ధంగా చదవాలి

జిల్లా సమన్వయ అధికారి ఎం.మాణిక్యం

విశాలాంధ్ర-కొత్తవలస: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో చదువుతున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా ప్రణాళిక బద్ధంగా సిద్ధంచేయాలని గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారిణి(డి.సి.ఓ) ఎం.మాణిక్యం సూచించారు. కొత్తవలస మండలం, వియ్యంపేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విజయనగరం, పార్వతీపురం మన్యము జిల్లాల్లో గల 13 పాఠశాలల ప్రిన్సిపాల్, టీచర్స్ కు ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించడానికి విద్యార్థులకు ఇప్పటినుండి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ప్రతి పాఠశాల 10వ తరగతిలో మరియు ఇంటర్మీడియట్ 100% ఉత్తీర్ణత సాధించాలని... ప్రణాళిక బద్ధంగా పాఠ్యాంశాలు బోధన చేయాలని హితవు పలికారు. పాత ప్రశ్న పత్రాలను ఎంపిక చేసుకుని తరచూ వస్తున్న ప్రశ్నలకు గుర్తించి, అటువంటి ప్రశ్నా పత్రాలను వెనకబడిన ఉన్న విద్యార్థులను ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. రెండు జిల్లాలలో బాలురు 5 పాఠశాలలు, బాలికలు 8 పాఠశాలలు మొత్తం 13 పాఠశాలలు ఉన్నాయని పదవ తరగతి 911 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము 639 మంది, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరము 653 మంది పరీక్షలు రాస్తున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమానికి బుద్ధ ఫౌండేషన్ మోటివేటర్ సుజాత శ్రీరామ మోటివేషన్ క్లాసు తీసుకున్నారు. అనంతరం వియ్యంపేట స్కూల్లో గల వంటగది, ఏటిఎల్ రూమ్, లైబ్రరీ రూమ్ , డార్మిటరీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో 13 పాఠశాల ప్రిన్సిపాల్స్ జయశ్రీ, రాణి, ఉష రాణి, కేవీ రమణ, బి.అప్పారావు , పి.ఎస్.ఎన్.మూర్తి, రఘురామ్ నాయుడు, వియ్యంపేట ప్రిన్సిపాల్ ఎస్.వి.ఎస్.లక్ష్మి , వైస్ ప్రిన్సిపాల్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు అంతా తుస్సు

విశాలాంధ్ర-బొండపల్లి : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా స్త్రీ శక్తి పథకం ప్రభుత్వం ప్రకటించి గొప్పలు చెప్పుకుంటున్న మాట వాస్తవం.కానీ తూతూ మంత్రంగా బస్సులను నడుపుతున్నారే తప్ప ఆ పథకానికి తగిన బస్సులను మరియు బస్సులలో నాణ్యతను ప్రయాణికుల యొక్క సంక్షేమాన్ని ప్రతిక్షణం విస్మరిస్తూనే ఉంది.ఆ పథకం ప్రారంభం మొదలు రాష్ట్రంలో ఏదో చోట డిపో బస్సులు మరియు అండర్ టేకింగ్ హెయిర్ బస్సులు పలు కారణాలతో నిలిచిపోతూనే ఉన్నాయి.వివిధ రకాల అవసరాలతో ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తే అవి గమ్యం చేరకముందే విశ్రమిస్తుండడంతో ప్రయాణికులు చెప్పుకోలేని ఆవేదనకు గురవుతున్నారు. ఇదే విధంగా మండలంలోని గొట్లాం సమీపంలో సాలూరు డిపోకు చెందిన %ూా39ఖవీ%3956 నెంబర్ గల బస్సు టైర్ పేలిపోవడం తో ఆకస్మికంగా నిలిచిపోవడం జరిగింది. కనీసం బస్సులో అదనపు క్రొత్త టైరు, టైరు విప్పు తీయడానికి జాకి,జాకి రాడ్ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.ప్రయాణికులు వేరొక బస్సు ఎక్కేందుకు ప్రయత్నం చేయగా ఆ చోట ఏ బస్సు ఆగకపోవడంతో మరింత అసహనానికి గురయ్యారు.ఈ సంఘటన వలన డ్రైవర్ల దగ్గర నుండి అధికారుల వరకు ప్రయాణికులను చులకన భావంతో చూస్తున్నారనేది సుస్పష్టం.

బస్‌స్టాప్‌లో బస్సులు ఆపకపోవడంతో అయినా బస్సుల కోసం నిరీక్షిస్తున్న మహిళలు

బస్సులు ఆపకపోవటంతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

గ్యారేజీలో ప్రతి బస్సును క్షుణ్ణంగా 100% పరిశీలించి సర్వీస్ కి పంపించడం జరుగుతుంది.హైర్ బస్సు ఓనర్లకు నాణ్యమైన అదనపు టైర్లను,పనిముట్లను బస్సులో ఉంచాల్సిందిగా మరొక్కసారి సర్క్యులర్ జారీ చేస్తాము. ఇటువంటి సంఘటనలు పునావృతం కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటాం.

- పి.ఆచారి, డిపో మేనేజర్ సాలూరు, ఎ.పి.ఎస్ ఆర్.టి.సి

సచివాలయ సిబ్బంది అందుబాటులో లేకపోతే చర్యలు తప్పవు

కార్యాలయానికి కార్యదర్శి డుమ్మాపై మండిపడ్డ ప్రత్యేక అధికారి డిపిఓ మల్లికార్జున్ రావు

షో కాజ్ నోటీస్‌కు సమాయత్తం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో సోమలింగాపురం సచివాలయంను డిపిఓ స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయితీ రికార్డులను,హాజర పట్టికను తనిఖీచేయగా అసంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి రాము నాయుడు సచివాలయానికి హాజరు రాకపోవడంతో స్పెషల్ ఆఫీసర్ డిపిఓ మల్లికార్జునరావు సోకాజ్ నోటీస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సచివాలయ సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న అన్ని సచివాలయాలు ఇకనుంచి సందర్శించడం జరుగుతుందని ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి చందక శ్రీరాములు, పాల్గొన్నారు.

దివ్యాంగుల (పారా) పవర్ లిఫ్టింగ్ పోటీలను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే అతిథి విజయలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 13 న రాజీవ్ క్రీడా మైదానంలో జరుగనున్న 4వ రాష్ట్ర స్థాయి పారా (దివ్యాంగుల) పవర్ లిఫ్టింగ్ పోటీలను విజయవంతం చేయాలనీ ఎమ్మెల్యే అతిథి విజయలక్ష్మి గజపతి రాజు పిలుపు నిచ్చారు. పోటీలకు సంభందించిన పోస్టర్స్ ను పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. దయానంద్ తో కలిసి గురువారం తన క్యాంపు కార్యాలయంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన అవకాశాలను కల్పిస్తుందని, దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 7 వరాలను ముఖ్యమంత్రి ప్రకటించారని ఈ అవకాశాలను ప్రతీ దివ్యాంగుడు అందిపుచ్చుకోవాలని అన్నారు. రాష్ట్ర స్థాయి పారా క్రీడలు విజయనగరంలో నిర్వహించడం మంచి పరిణామమని అన్నారు. ఈ పోటీల్లో జిల్లాలో వున్న దివ్యాంగులంతా పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ పోటీలకు ఎంపిక కావాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.దయానంద్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

అభ్యుదయ సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర

రేగిడి మండలంలో ఘన స్వాగతం

విశాలాంధ్ర-రేగిడి: మన్యం జిల్లా పాలకొండ నుండి ప్రారంభమైన అభ్యుదయం డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర గురువారం విజయనగరం జిల్లా రేగిడి ఆముదాలవలస మండలంలోకి ప్రవేశించింది. రేగిడి మండలంలోని సంకిలి బ్రిడ్జి వద్ద నుంచి యాత్రను చీపురుపల్లి సబ్ డివిజన్ ఆఫీసర్ బి. రాఘవులు, రాజం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర, రేగిడి ఆముదాలవలస ఎస్సై ఎన్వీ బాలకృష్ణ, అభ్యుదయ సభ్యులు, పోలీస్ సిబ్బంది ఘనంగా ప్రారంభించారు.యాత్రలో భాగంగా సంకిలి జడ్పీ హైస్కూల్ వద్ద విద్యార్థులతో కలిసి సైకిల్ యాత్రను కొనసాగించారు. అనంతరం పాఠశాలలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి సైకిల్ ర్యాలీ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చేరగా, అక్కడ విద్యార్థులకు డ్రగ్స్ ప్రమాదాలు, అవగాహన స్లోగన్లు తెలియజేశారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి సే నో టు డ్రగ్స్ కార్యక్రమం నిర్వహించారు.

ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను తొలగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఆక్రమించిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని భూములలో ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డులను ఆక్రమదారులు మరల తొలగించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భూములలో ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డులను వెంటనే ఆక్రమణదారులు తొలగిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిక బోర్డులను తొలగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆక్రమంలో ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బొండపల్లి : స్థానిక పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్.పి ఎ.ఆర్ దామోదర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టేషన్ పరిసరాలను మరియు పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సిఐ జి.ఏ.వి రమణ, ఎస్.ఐ యు.మహేష్ లతో రోడ్డు ప్రమాదలపై రివ్యూ నిర్వహించారు.స్టేషన్ యొక్క ప్రారంభ పరిధి నుండి ముగింపు పరిధి వరకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎక్కడికక్కడ జిగ్ జాగ్ బారికేడ్లు,టైర్లు ఏర్పాటు చేసి వాటికి రేడియం స్టిక్కర్స్ అతికించాలని అలాగే డబల్ లైన్ స్పీడ్ బ్రేకర్స్ ను వేయాలని అన్నారు. ఈ విధంగా చేసినట్లయితే వాహనాదరులు నెమ్మదించటం తో చాలా వరకు ప్రమాదలను నివారించవచ్చు ని అన్నారు. స్టేషన్ దగ్గర ఉన్న భారీకేడ్లను ఆయనే స్వయంగా తాను చెప్పిన విధంగా ఏర్పాటు చేసి ట్రైల్ చూపించారు.

ట్రావెల్ బస్సులో రూ.69 లక్షలు చోరీ...

రెండు బ్యాగుల్లో కోటీ 29 లక్షల నగదు రవాణా
- ఒక బ్యాగ్ మాయం
చోడమ్మ అగ్రహారం వద్ద ఘటన
- బస్సులో సీసీ కెమెరా లేకపోవడం ఆందోళనకరం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలంలోని చోడమ్మ అగ్రహారం సమీప నేషనల్ హైవేపై ఆగి ఉన్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులో బుధవారం రాత్రి భారీ దొంగతనం జరిగింది. శ్రీకాకుళం నవభారతి జంక్షన్ నుంచి విజయవాడకు బయలుదేరిన ఐ.ఆర్.ఏ ట్రావెల్స్ బస్సు (AP 16 TS 6860) లో రియల్ ఎస్టేట్ వ్యాపారి జామి చంద్రశేఖర్ తన అన్నతో కలిసి కోటి 29 లక్షల నగదు ఉన్న రెండు బ్యాగులతో ప్రయాణం ప్రారంభించాడు. ప్రయాణ మార్గంలో భోజన విరామం కోసం బస్సు చూడమ్మ అగ్రహారం వద్ద హెూటల్ పక్కన ఆగింది. ఈ క్రమంలో భోజనం పూర్తి చేసిన బాధితుల్లో ఒకరు చేతులు కడుక్కోవడానికి హెూటల్ వైపు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఇద్దరు వ్యక్తులు దగ్గరలో ఉన్న రెండు బ్యాగుల్లో ఒకదాన్ని ఎత్తుకుని రోడ్డు అవతల వైపు పరుగులు తీసినట్టు బస్సు ప్రయాణికులు తెలిపారు. తప్పిపోయిన బ్యాగ్ కోసం ఆందోళనలో ఉన్న బాధితుడు మిగిలిన బ్యాగ్‌ను భుజాన వేసుకుని బస్సు నుంచి బయటికి రావడంతో స్థానికులు అతన్ని ఆపి హెూటల్ వద్ద కూర్చో బెట్టారు. మరో వ్యక్తి బస్సులోనే ఉండి బస్సును పోలీస్ స్టేషన్ వరకు తీసుకెళ్లి ఫిర్యాదు అందించాడు. సమాచారం అందుకున్న ఎస్సై దుర్గాప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడిని స్టేషన్‌కు తరలించాడు. బస్సును పూర్తిగా పరిశీలించిన పోలీసులు మిస్సైన బ్యాగ్ బస్సులో లేదని నిర్ధారించారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా వారి వివరాలు నమోదు చేసి బస్సును పంపించారు. తరువాత మిగిలిన బ్యాగ్‌ను తెరవించి పరిశీలించిన ఎస్సై లిక్విడ్ క్యాష్ ఉన్నట్లు గుర్తించి మళ్లీ బ్యాగ్‌లో పెట్టించి సీజ్ చేసి విచారణ ప్రారంభించారు.

బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి వుండాలి

ఐసిడిఎస్ సిడిపివో అచ్యుత వెల్లడి

విశాలాంధ్ర-జామి: బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను, భవిష్యత్‌లో పడే ఇబ్బందులను ప్రతీ ఒక్కరు అవగాహన చేసుకోవాలని ఎస్‌కోట ఐసిడిఎస్ సిడిపివో అచ్యుత వెల్లడించారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఆరోగ్యశాఖ, ఆర్‌బిఎస్‌కె విభాగాల ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, బాల్యవివాహాలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా శిశు సంక్షేమానికి సంభందించిన పలు విషయాలను సిడిపివో వివరించారు. జెడ్‌పిటిసి గొర్లె సరయు మాట్లాడుతూ గతం కన్నా నేడు బాల్య వివాహాలు శాతం తగ్గినా ఇంకా అక్కడక్కడ జరుగుతుండడం విచారకరమన్నారు. శిశు సంరక్షణకు సంభందించి అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. జామి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా. సామ్రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బాల్యవివాహాలు వలన కలిగే నష్టాలను, తల్లులు పడే ఇబ్బందులను వివరించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు డి. సునీత, రామయ్యమ్మ, కామేశ్వరిలు మండలంలోని తమ క్లస్టర్ పరిదిలో బాల్యవివాహాల నివారణకు చేపడుతున్న అవగాహనా కార్యక్రమాలను వివరించారు. ఈకార్యక్రమంలో ఎంఇవో జె. జయశ్రీ, ఆర్‌బిఎస్‌కె సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

మిరకిల్ సమ్మిట్ 2025

విశాలాంధ్ర-భోగాపురం : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంచేందుకు మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ ముందడుగు వేసింది. టెక్నాలజీ కాన్ఫరెన్స్ 'డిజిటల్ సమ్మిట్ 2025' కు విద్యార్థులను స్పాన్సర్ చేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది.ఈ సమ్మిట్ డిసెంబర్ 18 నుండి 21 వరకు భోగాపురంలోని మిరాకిల్ సిటీలో జరగనుంది. తాజా టెక్నాలజీలపై నిపుణుల టెక్ టాక్స్, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే 'హంగామా', సామాజిక సమస్యలకు పరిష్కారాల కోసం 24 గంటల 'సిటిజెన్ హ్యాక్' హ్యాకథాన్ నిర్వహించనున్నారు.జెన్ ఎ ఐ క్లౌడ్, డేటా అనలిటిక్స్ వంటి భవిష్యత్ నైపుణ్యాలను నేర్చుకునే అరుదైన అవకాశం ఈ సమ్మిట్ ద్వారా విద్యార్థులకు లభించనుంది. టెక్ నిపుణులతో పరిచయం ఏర్పరుచుకునే వీలు కూడా ఉంటుంది.అభిరుచి ఉన్న విద్యార్థులు digitalsummit.in లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని మిరాకిల్ యాజమాన్యం తెలిపారు.

ఏపి ఎన్జీవో తాలుకా యూనిట్ నేడు నామినేషన్

అధ్యక్షులు సూర్యనారాయణ

విశాలాంధ్ర-బొబ్బిలి: ఎ.పి.ఎన్.జి.జి.ఒ. బొబ్బిలి తాలూకా యూనిట్ ఎన్నికల నామినేషన్ కార్యక్రమం శుక్రవారం జరగనట్లు ఈ ఎన్నికలకు సంబందించి మొత్తం 15 పోస్టులు గాను ప్రెసిడెంట్ -1, సెక్రటరీ-1, కోశాధికారి-1, అసోసియేట్ ప్రెసిడెంట్ -1, ఆర్గనైజింగ్ సెక్రటరీ -1, వైస్ ప్రెసిడెంట్ లు-4, జాయింట్ సెక్రెటరీ లు -4, వుమన్ వైస్ ప్రెసిడెంట్ -1, మరియు వుమన్ జాయింట్ సెక్రెటరీ -1 మొత్తం 15 పోస్టులు కు సంబందించి ఈనెల .12 న ఉదయం 10.00 గంటల నుండి నామినేషన్ కార్యక్రమము జరుగునని ఎ.పి.ఎన్.జి.జి.ఒ. తాలూక యూనిట్ బొబ్బిలి పరిధి లో గల బొబ్బిలి అర్బన్ మరియు రూరల్ మరియు రామభద్రపురం మండలములలో గల గజిటెడ్ మరియు నాన్ గజిటెడ్ ఉద్యోగులు అందరూ కూడా ఈ కార్యక్రమమునకు పాల్గొని విజయవంతం చేయాలని అధ్యక్షులు సూర్యనారాయణ, కార్యదర్శి రామారావులు పిలుపునిచ్చారు.

నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలు, వినియోగాలపై ఇక నుండి నిరంతరం తనిఖీలు

విశాలాంధ్ర-విజయనగరం : నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలు, వినియోగాలపై ఇక నుండి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని విజయ నగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఆయన ఆదేశాలతో గురువారం ప్రజారోగ్య సిబ్బంది, కార్యదర్శులు పలుచోట్ల నిషేధిత ప్లాస్టిక్ పై తనిఖీలు నిర్వహించారు. దుకాణాలు, బడ్డీ కొట్లు, టిఫిన్ షాపులు వద్ద క్యారీ బ్యాగులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు ఉండడాన్ని గమనించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అపరాధ రుసుములను విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల అనేక అనర్థాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలను నిరంతరాయంగా చేపడుతూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ఎమ్మెల్సీ రఘురాజు అగ్నిప్రమాద బాధితులకి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్): మండలంలో తిమిడి గ్రామంలో అగ్నిప్రమాదంలో అన్ని కోల్పోయిన కారుకొండ రాముదు కుటుంబానికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాణి దంపతులు అండగా నిలిచారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ రఘురాజు రూ.10వేలు ఆర్థికసాయం, నిత్యావసర సామగ్రి అందజేశారు. ఇల్లు లేక నిరాశ్రయులైన కుటుంబానికి ఇంటి స్థలం, హౌసింగ్ స్కీమ్ మంజూరు అయ్యేలా చూడాలని సంబంధిత రెవెన్యూ అధికారులు, సచివాలయ సెక్రటరీకి సూచించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సండి సోమేశ్వరరావు, సర్పంచ్ వబ్బిన త్రినాథమ్మ, వబ్బిన సతీష్, ఎంపీటీసీ వాకాడ సింహాచలం, నాయకులు కారుకొండ వెంకటరావు, అప్పలరాజు, పోతయ్య, మజ్జి గంగరాజు, వాకాడ రమణ, నీటి సంఘం అధ్యక్షులు వబ్బిన కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం స్పెషల్ క్యాంప్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం తోటపాలెం ప్రాంతంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆంధ్రా విశ్వవిద్యాలయం మార్గదర్శకత్వంలో ప్రారంభ మైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రవి చంద్ర, తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్‌చార్జ్ కరణం సూర్య తేజ, గ్రామ పెద్ద సత్యనారాయణ, జిల్లా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. చంద్ర శేఖర్, కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి హాజరయ్యారు. శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించటం జరిగింది. రవి చంద్ర మాట్లాడుతూ "సేవా భావం సమాజ నిర్మాణానికి ఆధార స్థంభం. యువతలో సేవా త్యాగ స్ఫూర్తిని పెంపొందించే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు అభినందనీయం" అని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాల్లో శుభ్రత, ఆరోగ్యం, అవగాహనల్లో కీలక పాత్ర పోపోషిస్తుందని,తోటపాలెం ప్రాంత అభివృద్ధికి ఈ శిబిరంఉపయోగపడుతుందన్నారు. ఇటువంటి క్యాంప్ లు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను టీం వర్క్ ను నేర్పిస్తాయని అన్నారు. కళాశాల సంచాలకులు మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ,విద్యతో పాటు సమాజ సేవలోనూ విద్యార్థులు ముందుండాలన్నారు ఈ శిబిరం ద్వారా వాలంటీర్లు సామాజిక బాధ్యతను ఆచరణలో పెట్టాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సాయి దేవమని మాట్లాడుతూ, 11 నుండి 17 డిసెంబర్ వరకు జరిగే ఈ ప్రత్యేక శిబిరంలో స్వచ్ఛ భారత్, ర్యాలీలు, ఆరోగ్య అవగాహన, చెట్ల నాటటం, గ్రామ సేవ, కంటి వైద్య శిబిరం, పళ్ళ వైద్య శిబిరం, జనరల్ హెల్త్ చెకప్, వెటర్నరీ క్యాంప్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. వాలంటీర్స్ చురుకుగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. సూరప్ప నాయుడు, శిబిర అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ది సన్ స్కూల్ లో భగవద్గీత పోటీలు

విశాలాంధ్ర-రాజాం : రాజాం ది సన్ స్కూల్లో విజయ కోదండ రామ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో టిటివి రమణ మూర్తి అధ్యక్షతన గురువారం భగవద్గీత 13 వ అధ్యాయం పై శ్లోకాల పోటీలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ కమీషనర్ ఏ.రామ చంద్ర రావు, రెడ్ క్రాస్ చైర్ పర్సన్ కొత్తా సాయి ప్రశాంత్, మెంబర్ ఆఫ్ శ్రీ విజయ కోదండ రామ ఆశ్రమం టంకాల వెంకటేశం, వికాసతరంగిణి ప్రెసిడెంట్ వాకచర్ల వెంకట పైడిరాజు, అధ్యక్షులుగా వ్యవరించారు. విద్యార్థులు వివిధ విభాగాలలో పోటీలో పాల్గొన్నారు శిశు విభాగంలో అంధవరపు పాముగ్న ఎస్.కె.కార్తికేయ, మరడ సాత్విక,బరణాల జత్విన శ్రీ, ప్రాథమిక విభాగంలో కంచు అగ్మిత, అంధవరపు భవిష్య , చిట్టేల దేవ్ శాన్విక, మాధ్యమిక విభాగంలో బూరాడ తేక్షిత, తి. ముదిల పూర్వజ, చింత భాను ప్రకాష్ ఉన్నత విభాగంలో 1. గేదెల అమృత వర్షిణి 2.వడిస విశాలాక్షి 3. పోగిరి శ్రీ శరణ్యం. చక్కగా పఠించిన విద్యార్థులకు అధ్యక్షుల చేతుల మీదుగా బహుమతులు అంద జేయడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ మంచి ప్రవర్తన కలిగి ఉండాలని చెప్పారు. ప్రిన్సిపాల్ వై.భారతి మాట్లాడుతూ భగవద్గీత పారాయణం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా అమనాన నీలకరతం, టంకాల భారతి. మోనంగ మాదవ, మాధురి, లక్ష్మి, కనక లక్ష్మి వ్యవహరించారు. వికాస తరంగిణీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు ఎస్. కోటలో ప్రజాదర్బార్

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పట్టణములోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణములో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మీ యొక్క సమస్యలను అర్జీ రూపంలో స్పష్టంగా వ్రాసుకొని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, మరియు సంబంధిత పత్రాలు జత చేసి తీసుకురావాలని ఆమె అన్నారు.

010 పద్దుపై కార్మికులకు ప్రతినెల జీతాలు.. ఎంపీడీవో సురేష్..

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారాధ్యంలో నిర్వహించిన మాటా...మంతి కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై ఎంపీడీవో సురేష్ చర్చించారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల జీతాల సమస్యలను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో గురువారం పారిశుద్ధ్య కార్మికులు ఎంపీడీవో ను ఘనంగా సన్మానించారు. 010 పద్దుపై ప్రతినెల జీతాలు చెల్లించే విధముగా చర్యలు చేపట్టాలంటూ చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా శాశ్వత పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు , వారికి ట్రెజరీ ద్వారా 010 పద్దు పై నెల నెల జీతాలు వచ్చే విధంగా చర్యలు కొరకు ఆ సమావేశంలో చెప్పడం జరిగింది. ఈ విషయమై శాశ్వత పారిశుద్ధ్య కార్మికులు మండల అభివృద్ధి అధికారి ఐ. సురేష్ ని పారిశుద్ధ్య కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఎన్ రామ్మోహన్రావు, ఈశ్వరరావు, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ..

ఘనంగా మున్సిపల్ చైర్మన్ రాంబారికి శరత్ బాబు జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-బొబ్బిలి: మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు జన్మదిన వేడుకలు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, సిబ్బంది ఘనంగా నిర్వహించారు . మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువర కౌన్సిల్ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గేదెల శశిభూషణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

Roc.No. 75/2023/E1, Dt.11.12.2025

BOBBILI MUNICIPALITY
e.PROCUREMENT TENDER NOTICE

SL.No	Nit No.	No Works	Estimated cost
1	11/2025-26/DyEE/1-6, Dt.11.12.2025	6	Rs.16.10 lakhs

Bid Document Downloading Start Date	12.12.2025	at 11.00 AM
Bid Document Downloading End Date	16.12.2025	at 3.00 PM
Last Date & Time for receipt of Bids	16.12.2025	at 4.00 PM
Technical Bid opening Date	16.12.2025	at 5.00 PM

Note : Other details please read e.procurement market plan
https:/tender.apeprocurement.gov. in

Commissioner,
Bobbili Municipality.

తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో గురువారం తహసీల్దార్ హేమంత్ కుమార్ ఆర్ ఎస్ కే కుసుమూరు మరియు పి పి సిసెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. మరియు అక్కడ ఉన్న రైతులు తో మాట్లాడడం జరిగినది. అదే విధం గా ఇప్పటివరకు ధాన్యం మిల్లులుకు పంపిన రైతులు కొంతమంది తో మాట్లాడారు.ఎక్కడైనా మిల్లర్ నుంచి ఇబ్బంది కలిగిన లేక అధికం గా ధాన్యం వసూలు చేసిన వారు తహసీల్దార్ ఆఫీస్ కి వచ్చి పిర్యాదు చేయవలసిందిగా రైతులను కోరారు.

అయ్యో పాపం అనారోగ్యంతో దినస్థితిలో జీవన పోరాటం....!

స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇతను ఆదుకోవాలి

విశాలాంధ్ర-రాజాం:రాజాం పట్టణంలో ఓ వ్యక్తి అనారోగ్యంతో అతి దయనీయ స్థితిలో జీవనాన్ని కొనసాగిస్తున్న విషయం స్థానికులను కలిచివేస్తోంది.ఎర్రబుట్ల రాజు అనే వ్యక్తి 15 ఏళ్ల క్రితం కూలీ పనుల కోసం కుటుంబ సమేతంగా రాజాం ప్రాంతానికి వచ్చి మల్లికార్జున కాలనీలో నివసిస్తున్నారు. భార్య, కుమారుడు, కుమార్తెతో కుటుంబం ఉండగా, కుమార్తెకు వివాహం చేసి మెట్టింటికి పంపించారు.అయితే గత నెల రోజులుగా రాజు ఆరోగ్యం క్షీణించడంతో పరిస్థితి విషమించింది. చికిత్స చేయించేందుకు స్తోమత లేక ఇబ్బందులు పడుతుండగా, అతని భార్య, కుమారుడు అతనిని పట్టించుకోకపోగా ఇంటి నుండి వెళ్లగొట్టి 'ఇక మా దగ్గరకు రావద్దు' అని చెప్పినట్లు సమాచారం.ప్రస్తుతం ఆయన చీపురుపల్లి రోడ్డు నుండి సంత మార్కెట్‌కు వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఓ షాపు ముందు ఆశ్రయించుకుంటున్నారు. అసలే చలికాలం ఎక్కడికైనా వెళ్ల బిక్షాటన చేసి వచ్చే డబ్బులతో తిందామనుకుంటే నడిచి వెళ్తే ఆయాసం ఎక్కువ చాలా ఇబ్బందులకు గురవుతున్నాడు ఆరోగ్య ఒక్క నిమిషం పరిస్థితి వేగంగా క్షీణించి, చేతులు,కాళ్లు,ముఖం మొత్తం వాపులతో చాలా దయనీయంగా కనిపిస్తుండటంతో స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు."ఏదైనా స్వచ్ఛంద సంస్థలు లేదా మంచివారెవరైనా ముందుకు వచ్చి ఆయనకు చికిత్స చేయించి, ఒక ఆశ్రమంలో చేర్పిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు" అని వారు విన్నవిస్తున్నారు.

సీతం కళాశాలలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ :స్థానిక సీతం కళాశాలలో ఎన్సీసీ ఆధ్వర్యంలో లైంగిక దోపిడి , వేధింపుల నివారణఐక్యరాజ్యసమితిలో ఉపాధి అవకాశాలు అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్సీసీ 2 ఆంధ్ర కాంపోజిట్ టెక్నికల్ రెజిమెంట్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ యు. కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శక ప్రసంగం అందించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం లైంగిక దోపిడి, వేధింపుల నివారణ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అంతర్జాతీయ ప్రమాణాలు గురించి వివరించారు.తదుపరి, ఐక్యరాజ్యసమితిలో వివిధ రంగాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమగ్ర వివరణ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితిలో ఉద్యోగాలకు అవసరమైన అర్హతలు, అప్లికేషన్ ప్రక్రియ, ఇంటర్న్షిప్ అవకాశాలు, అంతర్జాతీయ స్థాయిలో కెరీర్ నిర్మాణానికి అనుసరించాల్సినదశలనువిద్యార్థులతో పంచుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.వి. రామమూర్తి, డైరెక్టర్ డా. ఎం. శశిభూషణ రావు తమ ప్రసంగాల్లో విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను ఉపయోగించుకొని గ్లోబల్ అవకాశాలను అన్వేషించాలని సూచించారు. కళాశాల యాజమాన్యం కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ కార్తీక్ను ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ వర లక్ష్మి, లెఫ్టినెంట్ ప్రశాంత్, సి ఎస్ ఓ సత్యనారాయణ, నాయక్ సుబేదార్ సుబ్రహ్మణ్యం, ఇతర అధ్యాపకులు, ఎన్సీసీ క్యాడెట్లు , విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర- చీపురుపల్లి :చీపురుపల్లి పట్టణ శివార్లలో గల అగ్నిమాపక కేంద్రం వద్ద గురువారం నాడు ప్రజా పోలీస్ గా గుర్తింపు పొందిన ఏ ఎస్ ఐ కామేశ్వరరావు, విద్యార్థి సంఘ నాయకుడు వెంకటేష్ లు సంయుక్తంగా పేద ప్రజలకు ఉచిత వైద్య సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న ప్రజలకు ఏ విదంగా అయినా సేవ చేయవచ్చునని నిరూపిస్తూ అందరకు ఆదర్శంగా సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంతో మంది పేద, అనాథ వృద్ధులకు,వికలాంగులకు , రోగులకు ఉచితముగా చీపురుపల్లి ఫైర్ స్టేషన్ వద్ద ఉచిత వైద్య సేవలు ఏర్పాటు చేశారు.బిపి, షుగర్ ,బరువను తనిఖీ చేసి అవసరమైనచో ఫోన్లో తెలిసిన డాక్టర్లను సంప్రదించి వారికి రోగులకు తగిన సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా పేద రోగులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఉచిత వైద్య సేవలు అందజేయుటకు అందుబాటులో ఉంటామన్నారు.

కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన 17వవార్డు టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-రాజాం:రాజాం మున్సిపల్‌కమీషనర్ ఏ.రామచంద్రరావు ని గురువారం 17వ వార్డు టీడీపీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వివిధ ప్రజా సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ అధికార ప్రతినిధి & టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ మరిపి జగన్ మోహన్, టౌన్ యూనిట్ ఇన్‌చార్జ్ గంధి గోపి పాల్గొన్నారు.సోమవారం 17వ వార్డు పరిధిలో పర్యటించిన సమయంలో కాలువలు, రోడ్ల సమస్యలను గుర్తించి, వాటిపై కమీషనర్ తక్షణమే స్పందించి జెసీబీ మిషన్ పంపించి కాలువల శుభ్రపరిచే పనులు, రోడ్ల పక్కన ఉన్న (జంగల్) పిచ్చి మొక్కలను పరిశుభ్రం చేయించే కార్యక్రమాలను చేపట్టడం పట్ల హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా,ఆదర్శనగర్‌లో పలుచోట్ల వీధి లైట్లు లేని విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి త్వరితగతిన లైట్లు ఏర్పాటు చేస్తామని, పలుదపాలుగా కాలనీలోరోడ్లు, కాలువలు కూడా పూర్తి చేస్తామని కమీషనర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ అవగాహన సదస్సు

విశాలాంధ్ర- విజయనగరంటౌన్ : విజయనగరం కార్పొరేషన్ పరిధిలో తిరుమల హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఏజీఎల్ కళాశాలలో రహదారుల భద్రత అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రవాణా శాఖ ఎం వి ఐ రవి శంకర్, ట్రాఫిక్ ఎస్సై చిన్నారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మజ్జి అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ లో గుడ్ సమ్రిటన్ గురించి వివరిస్తూ రోడ్డు ప్రమాదాలు జరిగే వారిని మానవతా దృక్పథంతో దగ్గరున్న హాస్పిటలకు తీసుకువెళ్లి సహాయం చేయాలని విద్యార్థులకు వివరించారు. ప్రమాదాలను నివారణ మీద కొన్ని వీడియోలు కాలేజీ విద్యార్థులకు చూపించడం జరిగింది. ఎం వి ఐ రవిశంకర్ , ట్రాఫిక్ ఎస్సై చిన్నారావు మాట్లాడుతూ రోడ్డు పై నడిచేటప్పుడు నియమ నిబంధనలు పాటించాలని, లైసెన్సులు, ఇన్సూరెన్స్ లు అన్ని వాహనాలకు ఉండాలన్నారు. త్రిబుల్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ద్విచక్ర వాహనాలకు హెల్మెట్ కారులకు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

సచివాలయాల పనితీరుపై పర్యవేక్షణ

ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ

విశాలాంధ్ర-వేపాడ:సచివాలయ సిబ్బంది తన విధులలో మెరుగైన సేవలు అందించే దిశగా నడుచుకోవాలని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ అన్నారు.మండలంలోని సింగరాయి సచివాలయాన్ని గురువారం ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ, సందర్శించి సిబ్బందికి క్రమశిక్షణ, సమయపాలనపై స్పష్టమైన సూచనలు జారీ చేశారు.విధి నిర్వహణలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, శాఖలకు సంబంధించిన సర్వేలను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.అంతకుముందు జగ్గయ్యపేటలో ఉపాధి హామీ పథకం పనులను అయన పరిశీలించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల అభివృద్ధి, సాగు విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు పంచాయతీ కార్యదర్శి, సత్యవతి, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సాఫ్టాల్ పోటీలకు శ్రావణి

విశాలాంధ్ర -బాడంగి: జాతీయస్థాయిలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 సాఫ్ట్బాల్ పోటీలకు పిఎంశ్రీ పాఠశాల బాడంగిలో 10వ తరగతి చదువుతున్న మరడాన శ్రావణి ఎంపికయ్యిందని ప్రధానోపాధ్యాయులు దత్త సత్యనారాయణ తెలిపారు.ఈమె 2026 జనవరిలో నాగపూర్ లో జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 సాఫ్ట్బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ టీం తరపున ఆడనుంది.ఈనెల 6నుంచి 8వరకు గుంటూరు జిల్లా మోదుకూరులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్-19 పోటీల్లో అత్యుత్తమ ప్రతిభకనబరిచినందువలన జాతీయస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు.ఇదే పాఠశాలకు చెందిన కోరాడ మణికంఠ అండర్ 19 సాఫ్ట్బాల్ పోటీలో స్టేట్ విన్నర్ గా నిలిచిన విజయనగరం జిల్లాజట్టుకు ప్రాతినిధ్యం వహించి అందరిమన్ననలు పొందాడు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శ్రావణిని,జిల్లా జట్టు విజయంలో కీలక భూమిక వహించిన మణికంఠను, శిక్షణ ఇచ్చిన పిడిలు రాము,రత్నాకర్,లోకేష్ లను ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ,ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్టీసీలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ ప్రారంభం



విశాలాంధ్ర- విజయనగరం టౌన్: ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో హెవీ వెహికల్ డ్రైవింగ్‌లో 25వ బ్యాచ్ జిల్లా ప్రజా రవాణా అధికారిని వరలక్ష్మి ప్రారంభించారు.లైట్ వెహికల్ లైసెన్స్, ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 సంవత్సరాలు నిండినవారు ఈ వెహికల్ లైసెన్స్ డ్రైవింగ్ ట్రైనింగ్ కు అర్హులు. మొత్తం శిక్షణ 40 రోజుల పాటు ఉంటుంది తెలిపారు.మొట్టమొదటి లేడీ అభ్యర్థి చేరడం అభినందనీయమన్నారు.ఇందులో ట్రైనింగ్ అయిన వందలాది అభ్యర్థులు వివిధ శాఖలలో ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు మెరుగైన మెలకువలు నేర్చుకోని ఉత్తమ డ్రైవర్ గా పేరు తెచ్చు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు మరియు శిక్షకుడు రాజు పాల్గొన్నారు.

కొత్తగా ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్ కు శిక్షణ కార్యక్రమం

బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు

విశాలాంధ్ర -తెర్లాం:ఇటీవల ఉమ్మడి విజయనగరం మన్యం(పార్వతీపురం) జిల్లాలో ఎంపికైన 750 మంది కానిస్టేబుల్ కు ఈనెల 22వ తేదీ నుండి శిక్షణ కార్యక్రమం జరుగుతుందని బొబ్బిలి రూరల్ సీఐ కే నారాయణ రావు తెలిపారు. గురువారం తెర్లాం పోలీస్ స్టేషను సందర్శించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల పోలీస్ కానిస్టేబుల్స్ గా ఎంపికైన వారికి కాల్ లెటర్లు పంపించడం జరుగుతుందని, ఎవరికైనా అందకపోతే బొబ్బిలి రూరల్ సీఐ కే నారాయణరావుని సంప్రదించాలని ఆయన తెలిపారు. అయితే టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంపిక అయినందున ఈనెల 16వ తేదీన ముఖ్యమంత్రితో ముఖాముఖి విజయవాడలో జరుగుతుందని ప్రతి అభ్యర్థి నీటుగా కటింగ్ చేసుకుని, మంచి బట్టలతో ఒక అభ్యర్థికి ఇద్దరూ సహాయకులుగా తీసుకురావచ్చని ఈనెల 15వ తేదీన విజయనగరం జిల్లా ఎస్పీ ఆఫీసు వద్ద హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. విజయవాడలో 16 తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా ని నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈయనతో స్థానిక ఎస్సై జి సాగర్ బాబు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయ పద్ధతే భవిష్యత్తుకు ఆధారం

రీజనల్ టెక్నికల్ లీడ్. ప్రకాష్

విశాలాంధ్ర-గుర్ల: మండలం లోని భూపాలపురం గ్రామలో సేంద్రియ వ్యవసాయ శాఖ. వారు నూతన ముగా ఎన్ఎంఎస్ గ్రామము గా. సెలెక్ట్ చేసుకున్నారు . అందులో భాగంగా ఆ గ్రామం పర్యటించిన. రీజనల్ టెక్నికల్ లీడ్ ప్రకాష్. గ్రామం లో కొంతమంది రైతులకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆ గ్రామంలో ఒక రైతు ఎస్ నారాయణరావు సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం చేయుటకు ఖరీఫ్ సీజన్లో ముందుకు రాగా అతను దేశీయ వరి నాట్లు వేయడం వలన వ్యవసాయ ఉత్పత్తిలో అధిక దిగుబడి పొందుకున్నారు.అని ఆ గ్రామంలో కొంతమంది రైతులకు పరిచయం చేయగా వారు కూడా రబీ సీజన్లో దేశి వరి విత్తనాలు వేయుటకు ముందుకు రాగా వారికి దేశీయ దేశీయ వరి విత్తనాలు. మైసూర్. మల్లిక. 10. ఎకరాల భూమికి.కుజీబాటలియా. 10 ఎకరాలు భూమికి డాల్వ పంట వేయుటకు. 20 మంది ముందు కు వచ్చారు. ఎమ్.టి.వెంకటలక్ష్మి సమక్షంలో విత్తనాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కే.సంతోష్. రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తోటలో దుర్గమ్మ చందహెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల దంపతులు

విశాలాంధ్ర - కొత్తవలస: కొత్తవలస మండలం దేవాడ గ్రామ పరిధిలో వెలసిన తోటలో దుర్గమ్మ అమ్మవారిని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ దంపతులు గురువారం దర్శించి, చండీహెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే లలిత కుమారి దంపతులకు పండితులు, ఆలయ ధర్మకర్త ఏడువాక రమణ అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించి గౌరవ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారిని ఎప్పుడు దర్శించుకున్నా. ఒక ప్రత్యేకమైన అనుభూతి ఉంటుందన్నారు. ఫల, పుష్పాలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దడంతో భక్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, అమ్మవారిని దర్శించుకునే భక్తులకు దర్శనం ఇతర ఏర్పాట్లతో సౌకర్యవంతంగా దర్శనం జరిగేలా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల వెంకటరమణ(శ్రీను), ప్రధాన కార్యదర్శి కనకాల శివ, నక్కరాజు చిన రాము, చీపురుపల్లి సాగర్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలు పాటించండి

రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు

విశాలాంధ్ర - బొబ్బిలి : మండల పట్టణ పరిధిలో గల 12 రైస్ మిల్లుల యాజమాన్యాలు (బిజీలు) బ్యాంక్ గ్యారంటీ నగదు డిపాజిట్ చెల్లించి సహకరించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు ఆదేశించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం శ్రీను అధ్యక్షతన రైస్ మిల్లులు యాజమాన్యాలతో బ్యాంకు గ్యారంటీల కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రైస్ మిల్లుల యాజమాన్యాలు ఇబ్బందులు తెలియజేశారు. రైతుల నుండి తీసుకున్న ధాన్యము 100 కేజీలు ధాన్యం మిల్లింగ్ చేస్తే అధిక శాతం నూకల వస్తున్నాయని, విద్యుత్ చార్జీల బిల్లులు అధికంగా చెల్లించవలసి ఉంటుందని, లేబర్ కూలీలు ఎక్కువయ్యాయని ఒక ఎనిక్ ధాన్యం లోడు బిల్లింగ్ చేస్తే లక్ష రూపాయల వరకు మిల్లు యాజమాన్యానికి నష్టం వస్తుందని,ఈ ధాన్యం ఇతర జిల్లాలకు తరలించి మమ్మల్ని కాపాడాలని రెవిన్యూ అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.తహశీల్దార్ ఎం శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్యాంక్ గ్యారంటీలో చెల్లించడానికి కొంత సమయం కావాలని రైస్ మిల్లుల యాజమాన్యాలు రెవెన్యూ అధికారులను కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఎం శ్రీను, సివిల్ సప్లై ఉప తహశీల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి మజ్జి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

ఎంఈఓ పి.బాల భాస్కరరావు

విశాలాంధ్ర-వేపాడ: 10వ తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించి కృషి చేయాలని ఎంఈఓ పి.బాల భాస్కరరావు అన్నారు.మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు గురువారం సందర్శించారు.ఈ సందర్శనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ.రాజుతో కలిసి వదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ10వ తరగతి విద్యార్థులు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను కచ్చితంగా అమలు చేయాలి. పాఠశాలలో సాయంత్రం 8 గంటలకు నిర్వహిస్తున్న స్టడీ హవర్స్ కు ప్రతి విద్యార్థి హాజరయ్యి సద్వినియోగం చేసుకోవాలి.పాఠశాలలో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.విద్యార్థుల చదువు, హాజరు, పరీక్షల సిద్ధతపై ఆయన వివరంగా ఆరా తీశారు.అలాగే పాఠశాలలో జరుగుతున్న ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

తపాలా సేవలు వినియోగించుకోండి

విశాలాంధ్ర -శృంగవరపుకోట: తపాలా సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని విజయనగరం డివిజన్ ఎస్పి కే శ్రీనివాసరావు తెలిపారు. పట్టణములోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎస్ కోట సబ్ డివిజన్ పరిధిలో గల తపాలా సిబ్బందికి గురువారం ఆయన మోటివేషనల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తపాలా శాఖ యొక్క విస్తృత సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలా తపాలా సిబ్బందికి సూచించారు అదేవిధంగా.ఈ నెల 18,19 మరియు 20 వ తారీఖు లలో జరగబోవు బీమా డ్రైవ్ ను ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ కోట సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సతీశ్ మరియు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఎస్ పి ఎం లు తదితరులు పాల్గొన్నారు.

విజన్ బిల్డింగ్ మాడ్యూల్ శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర -బాడంగి: విజన్ బిల్డింగ్ మాడ్యూల్ శిక్షణ కార్యక్రమం మూడవ రోజు వెలుగు ఎటిఎం రత్న కుమార్ అధ్యర్వములో గురువారం నిర్వహించారు .రాబోయే 5ఏళ్లలో పొదుపు సంఘాలు,గ్రామ సంఘాలు, అదేవిదంగా మండల సమాఖ్య లక్ష్యాలు సాధించే ప్రణాళికలు తయారు చేసి ,అందులో సభ్యుల వ్యక్తి గత కల, కుటుంబ కల, గ్రామ కలలు ఏ విధముగా ఉండాలి అనే అంశాలపై గ్రూపు డిస్కషన్ చేశారు. ఈ విషయమే ప్రజెంటేషన్ చేసి లక్ష్యాలను ఏ విధముగా అధిగమించాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, విఓఏ లు, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఘనంగా రజతోత్సవ సంబరాలు ప్రారంభం

విశాలాంధ్ర- శృంగవరపు కోట:మండలంలోని భవాని నగర్ వద్ద గల గౌరీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మూడు రోజుల రజతోత్సవ సంబరాలు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ సైన్స్ ఫెయిర్ తో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయని కరస్పాండెంట్ సన్యాసినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి . నర్సింగ్ రావు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. నారాయణమూర్తి హాజరయ్యారని అన్నారు. ఈ సందర్భముగా పిల్లల చేసిన ప్రాజెక్టులను తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరాము, ,జయవిష్ణు మరియు అధ్యాపక బృందం పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం

విశాలాంధ్ర -రేగిడి : వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలంటూ వీఆర్ఏల సంఘ జేఏసీ ప్రతినిధులు గురువారం తహశీల్దార్ కృష్ణలతకు వినతిపత్రం అందించారు. వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింపజేయాలని, నామినీలను వీఆర్ఏలుగా నియమించి అర్హులకు ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరుతూ, తమ న్యాయమైన అభ్యర్థనలను ప్రభుత్వం వెంటనే పరిగణలోకి తీసుకోవాలని వీఆర్ఏల సంఘ జేఏసీ సభ్యులు కోరారు. సమస్యల పరిష్కారానికి మంగళగిరి సీసీఎల్ఏ కార్యాలయం వద్ద ఈనెల 16న మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

దేశపాత్రునిపాలెంలో వైభవంగా వేంకటేశ్వర కళ్యాణం

విశాలాంధ్ర -కొత్తవలస: కొత్తవలస మండలం, దేశపాత్రునిపాలెం గ్రామంలో బుధవారం వేంకటేశ్వర కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదిత్య కనస్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో వేద పండితులు నేదునూరి రామశర్మ భక్తిశ్రద్ధలతో కళ్యాణం జరిపించారు. గ్రామంలో స్వామివారి పల్లకి సేవ, అన్నసమారాధన నిర్వహించారు. ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్, దాసరి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పి.వి.రత్నాజీ, పీఏసీఎస్ చైర్మన్, టీడీపీ మండల అధ్యక్షుడు కోళ్ల వెంకటరమణ, జనసేన నాయకులు గొరపల్లి రవికుమార్, చినబాబు, టీడీపీ నాయకులు ముమ్మన సూరిబాబు, ఉగ్గిన రమణ, గొరపల్లి రమణ, కూటమి నాయకులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

ప్రజాసంకల్ప వేదిక జాతీయ ఉపాధ్యక్షులుగా గోనా మానస ఎన్నిక

విశాలాంధ్ర - బొబ్బిలి : కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రజాసంకల్ప వేదిక నూతన కమిటీల నియామకాన్ని జాతీయ అధ్యక్షులు మదిరే రంగసాయి రెడ్డి ప్రకటించారు.. విజయనగరం జిల్లా ఇంచార్జ్ మరియు జిల్లా మానవహక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షురాలు గోనా మానస ని జాతీయ ఉపాధ్యక్షురాలుగా మరియు రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించారు.నూతన భాధ్యతలు చేపట్టిన మానవహక్కుల విభాగం కార్యవర్గం: గోనా మానస - జాతీయ ఉపాధ్యక్షురాలు మరియు రాష్ట్ర అధ్యక్షురాలు.చీమల రాంబాబు - జాతీయ ఉపాధ్యక్షుడు (దివ్యాంగుల విభాగం).పల్లా శ్రీకర్ - రాష్ట్ర ఉపాధ్యక్షుడు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ - చెల్లూరి లక్ష్మి, చీమల గౌరి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ - దిబ్బ కళ్యాణ్ .రాష్ట్ర జాయింట్ సెక్రటరీ - బిగులు లక్ష్మి, ద్వారపు కిషోర్ కుమార్. ?రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ - బొండపల్లి ధనలక్ష్మి. రాష్ట్ర సలహాదారు - గ్రైనేడి రమ్య, బంగారి యువకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర -మెరకముడిదాం: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి డివి మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో కో ఆప్షన్ సభ్యుని గా మెరక ముడిదాం గ్రామానికి చెందిన షేక్ సుభాన్ పేరును మెరక ముడిదాం మండల ప్రాదేశిక సభ్యులు బోనెల గోపి ప్రతిపాదించగా, సోమలింగాపురం మండల ప్రాదేశిక సభ్యులు సిరివూరి సీతారామరాజు బలపరిచి నామినేషన్ దాఖలు చేశారు. నిర్ణీత సమయంలో ఒక్క నామినేషన్ మాత్రమే వేయడంతో స్క్రూట్నీ అనంతరం సమర్పించిన పత్రములు సరిగా ఉన్నవని నిర్ధారించి ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం షేక్ సుభాన్ చేత ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి డివి మల్లిఖార్జున రావు ప్రమాణస్వీకారం చేపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు తాడ్డి కృష్ణవేణి, మండల ఉపాధ్యక్షులు తలచుట్ల హరిబాబు, కందుల పార్వతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. భాస్కరరావు మరియు మండల ప్రాదేశిక సభ్యులు పాల్గొన్నారు.

కొబ్బరి బొండాల చెత్త రోడ్లపై వేస్తే కఠిన చర్యలు

కమిషనర్ రామచంద్రరావు

విశాలాంధ్ర-రాజాం:కొబ్బరి బొండాలు అమ్మే వ్యాపారులతో మునిసిపల్ కమిషనర్ ఏ.రామచంద్రరావు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ స్వచ్ఛతను కాపాడడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ముఖ్యంగా కొబ్బరి బొండాల చెత్తను రోడ్ల ప్రక్కనే పడేయడం, కాల్వల్లో లేదా ఖాళీ స్థలాల్లో వేయడం వల్ల చెత్త పేరుకుపోయి దుర్వాసనతో పాటు దోమలు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు.బొండాల వ్యర్థాలను తప్పనిసరిగా గోతాల్లో వేసి, తరువాత ఇళ్ల వద్దకు తీసుకెళ్లాలని విక్రేతలకు ఆదేశించారు. ఎవరు ఈ నియమాలు ఉల్లంఘించినా మునిసిపాలిటీ తరఫున కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో శానిటరి ఇన్స్పెక్టర్ సిహెచ్.ప్రసాద్, శానిటేషన్ సెక్రటరీలు భాను ప్రకాష్, రాంబాబు, సత్యనారాయణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

60 మందికి ఉచిత నేత్ర పరీక్షలు

విశాలాంధ్ర-చీపురుపల్లి :చీపురుపల్లి మండలం రావివలస గ్రామంలో సత్యరామ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ ఎస్ ఎస్ శిబిరంలో నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు మనవీయత స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు.విజయనగరం పుష్పగిరి కంటి హాస్పిటల్ వారి సారథ్యంలో గ్రామ ప్రజలకు కంటికి సంబంధించిన పరీక్షలు సుమారు 60 మందికి జరిపారు. గ్రామంలో ముందుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి కంటి సంబంధిత సమస్యలు వున్నవారిని తీసుకువచ్చి దగ్గరుండి నిపుణులతో పరీక్షలు జరిపించారు. ఈ పరీక్షలలో సుమారు 25 మందికి సస్త్ర చికిత్సలు అవసరమైనట్లు వైద్యులు నిర్ధారించారు. పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో శాస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఒ టి. ముకుందరావు, మానవీతా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు, హిస్పిటల్ సిబ్బంది పూజిత, లెనిన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా స్వామిత్వ సర్వే కొనసాగింపు

విశాలాంధ్ర -రాజాం:ప్రజల నివాస ప్రాంతాలకు సంబంధించి వారి ఆస్తులపై పూర్తి హక్కును నిర్ధారించేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వామిత్వ సర్వే పనులు రాజాం మండలం గడ్డిముడిదాంలో శరవేగంగా జరుగుతున్నాయని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.గురువారం ఆయన అక్కడి సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేను ప్రత్యక్షంగా పరిశీలించి, సర్వే ప్రక్రియ పకడ్బందీగా, పారదర్శకంగా సాగాలన్న దిశగా సిబ్బందికి సూచనలు అందించారు.ఆస్తి వివరాలను ఖచ్చితంగా సేకరించేందుకు డ్రోన్లతో పాటు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించనున్నట్టు డిప్యూటీ ఎంపీడీవో వెల్లడించారు.సర్వే పూర్తయిన అనంతరం ప్రజలకు తమ ఆస్తులపై సంపూర్ణ హక్కులను సునిశ్చితంగా అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

విశాలాంధ్ర
విజయనగరం
పేజి : 3
శుక్రవారం, 12 డిసెంబర్ 2025

శాసనాపల్లి-పెదవేమలి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరుపై హర్షం

విశాలాంధ్ర-జామి: మండలంలోని శాసనాపల్లి-గంట్యాడ మండలంలోని పెదవేమలి మధ్య ఉన్న గెడ్డపై వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 6.12కోట్లను మంజూరు చేయడం పట్ల శాసనాపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు. ఏళ్ళ తరబడి వున్న తమ బాధలను గుర్తించి స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సాదించినందుకు వారంతా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలకు ముందు శాసనాపల్లి వచ్చిన మంత్రి కొండపల్లి వంతెన నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని త్వరగా నెరవేర్చుకున్నందుకు ఆయనకు రుణపడి ఉంటామని అన్నారు. ఈమేరకు గురువారం రాత్రి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు పాలాభిషేకం చేసారు. ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు ఆకిరి వెంకటరావు, సాదనాల రాంబాబు, గుల్లిపల్లి వెంకటరావు, వలిశెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రికి వసుధ పౌండేషన్ నుంచి రూ.14 లక్షల విలువైన పరికరాలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: విజయనగరం జిల్లా కేంద్ర ఆసుపత్రి సేవలను మెరుగుపరిచేందుకు వసుధ పౌండేషన్ మరో ఘనత చాటింది. పౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకట రామ రాజు ఆసుపత్రికి రూ. 14 లక్షల విలువైన 13 రకాల వైద్య పరికరాలను విరాళంగా అందజేశారు. ఆసుపత్రికి పంపిణీ చేసిన ఈ పరికరాలను స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గురువారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభినందించారు. విరాళంగా అందజేసిన పరికరాల్లో ఐసియు బెడ్స్ మరియు మ్యాట్రెస్ 3, వీల్‌చెయిర్స్ 10, పేషెంట్ సిట్టింగ్ ఫోల్డింగ్ స్ట్రెచ్చర్స్ 5, హెచ్‌డీ మోనిటర్ 1 సహా మొత్తం 13 రకాల జీవనాధార వైద్య పరికరాలు ఉన్నాయి. ఆసుపత్రి అధికారులు ఈ సహకారం కోసం పౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అభ్యుదయ సైకిల్ యాత్రలో పాల్గొన్న డి.ఎస్.పి రాఘవులు, సిఐ ఉపేంద్ర

విశాలాంధ్ర-రాజాం: మద్యం మత్తులో మునిగిపోతున్న యువతకు చైతన్యం నింపేందుకు గత నెలలో విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి ప్రారంభించిన 'అభ్యుదయ సైకిల్ యాత్ర' గురువారం సాయంత్రం రాజాం చేరుకుంది. యాత్రకు చీపురుపల్లి డిఎస్పీ రాఘవులు, సిఐ ఉపేంద్రరావు, సంతకవిటి ఎస్ఐ గోపాలరావు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు గట్టి పాపారావు, రెడ్ క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్యకుమార్, వికాస తరంగిణి కన్వీనర్ టిటివి రమణమూర్తి, పలువురు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. పాయకరావుపేట నుంచి ప్రారంభమైన ఈ యాత్ర పాలకొండ మీదుగా రాజాం జిఎంఆర్ఐటి వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిఎస్పీ రాఘవులు మాట్లాడుతూ "మద్యం యువతను దారితప్పిస్తున్న ప్రమాదకర మత్తు. జీవితాన్ని నాశనం చేసుకునే అలవాట్లకు దూరంగా ఉండాలి" అని సూచించారు.

మండల డబుల్యూ ఎస్ అధికారిగా ఎస్‌కేఎస్ ప్రసాద్

విశాలాంధ్ర-వంగర: మండల డబ్ల్యుఎస్ అధికారిగా ఎస్ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం మండల జీ ఎస్ డబల్యూ యస్ ఆఫీసర్ గా ఎస్ కె ఎస్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయం బాధ్యతలు స్వీకరించి ఎంపీపీ సురేష్ ముఖర్జీ ను కలిశారు. ఈ యనఇంతవరకూ అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలంలో ఏటి కుప్పాక పంచాయతీ గ్రేడ్ ఒన్ పంచాయతీ సెక్రటరీగా పనిచేసారు. పంచాయతీ కార్యదర్శి నుంచి పదోన్నతి వంగర ఎంపిడిఓ కార్యాలయం నకు బదిలీ పై ఇచ్చటకు వచ్చి బాధ్యతలు చేపట్టారు. వంగర మండల గ్రామ సచివాలయ మండల జీ ఎస్ డబల్యూ యస్ ఆఫీసర్ గా ఎస్ కె ఎస్ ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.

వంగర మండల విద్యాశాఖాధి కారిగా ఉత్తరా వెల్లి గణేష్ నాయుడు పూర్తి అదనపు బాధ్యతలు

విశాలాంధ్ర-వంగర: వంగర మండల విద్యాశాఖాధికారిగా ఉత్తరావెల్లి గణేష్‌నాయుడు పూర్తిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. దీంతో ఆయన వంగర మండల ఎంఈఓ కార్యాలయంలో బాధ్యతలుచేపట్టారు. ఈ యన ప్రస్తుతంరాజాం హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తు న్నారు. అచ్చట నుంచి ఇక్కడ మండల విద్యాశాఖాధి కారి గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. రాజాం సైన్స్ ఉపాధ్యాయునిగాపనిచేస్తూ,వంగర ఎం ఈ గా పనిచేయాల్సి ఉంటుంది. ఇంతవరకూ ఇచ్చట మండల ఎం ఈ ఓ ఓన్ గా పనిచేసిన ఆయన నవంబరు 30 న వెంకటరావు రిటైర్డయిన విషయం విధితమే. దీంతోఉత్తరవెల్లి గణేష్ నాయుడుకు జిల్లా విద్యాశాఖాధి ఈయన్ని ఎం ఈ ఓ ఒన్ గా నియమించారు. ఆయన వంగర మండల విద్యాశాఖ కార్యాలయంలోబాధాతలు స్వీకరించారు.

ఎమ్మెల్యే బేబీనాయన కి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, అలజంగి గ్రామస్తులు

విశాలాంధ్ర-బొబ్బిలి: గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లు విషయంలో అభివృద్ధికి నోచుకోని బొబ్బిలి నియోజకవర్గం ఇప్పుడు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్. కె.కె.రంగారావు (బేబీ నాయన) ఆధ్వర్యంలో ముందడుగు వేస్తోందనడానికి నిదర్శనం బొబ్బిలి - తెర్లాం రోడ్డు. పారది వంతెన పాడైన కారణంగా భారీ వాహనాలను బొబ్బిలి - అలజంగి - కారాడ - తెర్లాం - బాడంగి మీదుగా దారి మళ్లించడం జరిగింది.. వాటి రాకపోకల వలన ఆ గ్రామాల రోడ్లు దెబ్బతిన్నాయి. లికూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి రోడ్ల సమస్యను పరిష్కరించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే బేబీనాయన సంభందిత శాఖ మంత్రి, అధికారులను కలిసి కావలసిన నిధులను మంజూరు చేసేలా కృషి చేశారు. వర్షాకాలం పూర్తైన సందర్భంగా, ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, వెంటనే పనులను ప్రారంభించేలా అధికారులను ఆదేశించారు. ఆ మార్గంలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే యువతీ యువకులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు ఎన్నో అవస్థలు పడ్డారు.. ఇన్నాళ్లకు వారి సమస్యకు పరిష్కారం కల్పించిన ఎమ్మెల్యే బేబీనాయన కి కృతజ్ఞతలు తెలిపారు.

బ్యూటీ మేక్ ఓవర్స్ పార్లర్ ప్రారంభించిన రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : కుసుమ గజపతినగర్‌లోని కేవీఆర్ అపార్ట్మెంట్ సమీపంలో 'హేమ బ్యూటీ మేక్ ఓవర్స్' లేడీస్ బ్యూటీ పార్లర్ ను మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కోర్శన రాజ్యలక్ష్మి ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. అందాల సేవలను మహిళలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ఈ పార్లర్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు నూతన పార్లర్ ప్రారంభమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు.

తిమిడిలో వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్): తిమిడి గ్రామంలో సర్పంచ్ త్రినాధమ్మ ఆధ్వర్యంలో, వైద్య ఆరోగ్య శాఖ గత కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ %డ% వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, సందర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ప్రజలు కూడా వాతావరణ మార్పులను గమనించి మంచి నీరు, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య శిబిరంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సిబ్బంది, నాయకులు వబ్బిన సతీష్, కాటమయ్య, కారుకొండ వెంకటరావు, మజ్జి గంగరాజు, అప్పలరాజు, ఎంపీటీసీ వాకాడ సింహాచలం, రమణ, పోతయ్య, చిన్నయ్య, పిల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా వైసిపి కోఆప్షన్ నెంబర్ ఎన్నిక

విశాలాంధ్ర-బొండపల్లి : బొండపల్లి మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్గా వైయస్సార్సిపి మద్దతుదా %శ్రీ%రు షేక్.జైనాబి ఎన్నికయ్యారు. కో ఆప్షన్ మెంబెర్ గా పనిచేసిన షేక్ అబ్దుల్ రజాక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ స్థానానికి ఎన్నిక నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ఏవి సాల్మన్ రాజ్ ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. జై నాభి ఒకరు మాత్రమే నామినేషన్ వేశారు. పదిహేను మంది ఎంపీటీసీలకు గాను ఆమె కు పదిమంది ఎంపీటీసీలు,ఎంపీపీ మద్దతు తెలపడంతో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చల్ల.చల్లం నాయుడు వైస్ ఎంపీపీ గొండేలా.ఈశ్వరరావు, ఎంపీడీవో జీ.గిరిబాల, ఈవోపీఆర్డి రఘుపతిరావు పాల్గొన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన జైనాభిని వైసిపి మండల అధ్యక్షులు బొద్దల.చిన్నంనాయుడు నాయకులు అభినందించారు.

ప్రకృతి వ్యవసాయంలో అంతరుపంటలతో అధిక లాభాలు సాధ్యం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: పూసపాటిరేగ మండలం భరిణికం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ నార్త్ కోస్టల్ రీజనల్ టెక్నికల్ అధికారి హేమసుందర్ రైతులకు సూచనలు అందించారు. కొంతలా మంగమ్మకి చెందిన సొంత పొలంలో మొక్కజొన్న పంటతో పాటు అంతరుపంటలుగా పెసలు, తోటకూర, గోంగూర, బొబ్బర్లు, గోరుచిక్కుడు, తెల్లజొన్న, మెంతులు, ఆవాలు, ధనియాలు వేసుకోవడం వలన రైతులకు కలిగే లాభాలను ఆయన వివరించారు. అంతరు పంటలు వేసుకోవడం వల్ల కలుపు నివారణ, మట్టి సారవంతం పెరుగుదల తో పాటు అధిక ఆదాయం లభిస్తుందని హేమసుందర్ తెలిపారు. అలాగే సరిహద్దు పంటలు ఉంచడం ద్వారా కొన్ని రకాల పురుగులు, తెగుళ్లను సహజరీతినే నియంత్రించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విక్రమ్, కమల, %ు×జ౯రా% సిబ్బంది, కొంతలా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగు పై శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి

ఉద్యావన శాఖ అధికారిణి ఎస్ వెంకటరత్నం

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం, చింతాడ గ్రామం లో జీడిమామిడి పంటలు సాగు పై రైతులకు ఉద్యాన శాఖ అధికారిణి ఎస్. వెంకట రత్నం ఆధ్వర్యంలో చేపట్టిన శిక్షణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాస్తకుంటబాయి ,కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త ఎస్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడి మామిడి తోటలలో కొమ్మ కత్తిరింపులు విధానం ను, ఎరువుల యాజమాన్యాన్ని ,చీడ పీడల నివారణ గురించి రైతులకు తెలియజేశారు. ముదురు జీడి తోటలలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని దీనినీ ప్రారంభ దశలో గుర్తించినట్లయితే బెరడును తొలిచి కాండం లోపల వున్న పురుగును ఇనుప చువ్వతో తీసి వేప నూనె ద్రావణాన్ని లీటర్ నీటికి ఐదు మిల్లీ లీటర్ల పిచికారీ చేయాలని, అదేవిధంగా టీ దోమ నివారణకు క్లోరోపిరిఫాస్ ఏ 2.5 మిల్లి లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని వివరించారు. అదేవిధంగా అనాస పంటను అంతర పంట గా వేసుకున్నట్లయితే అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా జీడి మామిడి లో కొత్త రకాలను వాటి దిగుబడి ను తెలియజేశారు. అదే కార్యక్రమంలో ఉద్యాన శాఖ లో అమలు అవుతున్న పథకాలను మరియు వాటి రాయితీ లను గూర్చి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమ లో గ్రామ మాజీ సర్పంచ్ , అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు రైతులు పాల్గొన్నారు.

చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడుగా.. డాక్టర్ పీవీవీ గోపాల్ రాజు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం జిల్లా క్రీస్తు సంఘ బోధకుల ఫెలోషిప్ అధ్యక్షుడుగా రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ పీవీవీ గోపాల్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గరివిడిలో ఒక సంఘంలో జరిగిన ఎన్నికల్లో ఆయా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ బోధకులంతా ఆయన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కాగా డాక్టర్ గోపాల్ రాజు ఆల్ ఇండియా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రీచర్స్ ఫెలోషిప్ లో కీలకమైన ఫైనాన్స్ బోర్డు సభ్యునిగా, ఉత్తరాంధ్ర క్రీస్తు సంఘ బోధకుల ఫెలోషిప్ కు జనరల్ సెక్రెటరీ ఎన్నుకోబడి సేవలు అందిస్తున్నారు. తాజాగా ఆయన్నే జిల్లా క్రీస్తు బోధకుల ఫెలోషిప్ అధ్యక్షుడుగా అంతా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తన ఎన్నిక పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తన సహచర బోధకులు అందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. చర్చ్ ఆఫ్ క్రైస్ట్ బోధకుల ఐక్యతకు, సంఘాల క్షేమాభివృద్ధికి తన సేవలను అందిస్తానని తెలిపారు.

ఉత్తమ ఫలితాలే లక్ష్యం- గురుకులాలకై ప్రణాళికాబద్ధ శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-వేపాడ: రానున్నపబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని గురుకుల జిల్లా సమన్వయ అధికారిణి ఎం. మాణిక్యం సూచించారు. కొత్తవలస మండలంలోని వియ్యంపేట డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గురువారం విజయనగరం మరియు పార్వతీపురం మన్యము జిల్లాలకు చెందిన 13 గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు ఇప్పటి నుంచే శ్రద్ధగా, ప్రణాళికాబద్ధంగా సిద్ధమైతే మాత్రమే శత శాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుందని చెప్పారు. పాఠ్యాంశాలను సమర్థవంతంగా బోధిస్తూ, తరచూ వచ్చే ప్రశ్నలను గుర్తించి,పాత ప్రశ్నాపత్రాలను ఆధారంగా తీసుకుని వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. రెండు జిల్లాల్లో బాలుర గురుకులాలు -5, బాలికల గురుకులాలు -8 ఉండగా మొత్తం 13 పాఠశాలల్లో 10వ తరగతిలో 911మంది, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 639 మంది, ద్వితీయ సంవత్సరంలో 653 మంది పరీక్షలకు హాజరుకాబోతున్నారని ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో బుద్ధ సీఈఓ ఫౌండేషన్ మోటివేటర్ సుజాత శ్రీరామ్ విద్యార్థుల సిద్ధతపై మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. అనంతరం వియ్యంపేట స్కూల్‌లోని వంటశాల, ఏటీఎల్ ల్యాబ్, లైబ్రరీ, డార్మిటరీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 13 పాఠశాలల ప్రిన్సిపాళ్లు టి.జయశ్రీ,రాణి శ్రీ, ఉషారాణి, కేవీ రమణ, బి. అప్పారావు, పి.ఎస్.ఎన్ మూర్తి, రఘురామనాయుడు,అలాగే వియ్యంపేట ప్రిన్సిపాల్ ఎస్ వి ఎస్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ మాధవి పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోనులో 'శక్తి యాప్' నిక్షిప్తమైతే మహిళల భద్రత మన చేతుల్లోనే

మహిళా పోలీసు స్టేషను ఇన్‌స్పెక్టర్ నర్సింహమూర్తి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోటపాలెంలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థినులతో మహిళ పోలీసు స్టేషను అధికారులు, సిబ్బంది మమేకమై, మహిళల భద్రత, రహదారి భద్రత, డిజిటల్ అరెస్టు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసు స్టేషను ఇన్స్పెక్టరు ఈ. నర్సింహమూర్తి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ - మహిళలు, విద్యార్థినులు తమ స్మార్ట్ ఫోనులో శక్తి (ఎస్.ఓ.ఎస్) యాప్ను నిక్షిప్తం చేసుకుంటే, మహిళల భద్రత వారి చేతుల్లో ఉన్నట్లేనన్నారు. మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర పోలీసుశాఖ శక్తి (ఎస్.ఓ.ఎస్) యాప్ను రూపొందించిందన్నారు. ఈ యాప్ను మహిళలు, విద్యార్థినులు తప్పనిసరిగా నిక్షిప్తం చేసుకోవాలన్నారు. ఆపద సమయంలో ఈ యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేసినా, మొబైల్ ఫోనును అటూ ఇటూ కదిరించినా వారు లొకేషను, చిన్న వీడియో, ఆడియో ఆటోమేటిక్ గా రికార్డు అయి దగ్గరలోవున్న పోలీసు స్టేషనుకు సమాచారం అందుతుందన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలంకు చేరుకొని, ఆపదలో ఉన్న వారిని రక్షించే అవకాశం ఉంటుంద న్నారు. అంతేకాకుండా, మనకు తెలియని వ్యక్తుల వాహనాలు, ఆటోల్లో వెళ్ళినపుడు వారి కదలికలపై అనుమానం కలిగినా శక్తి యాప్ లోని ట్రాక్ మై ట్రావెల్ ఆప్షన్ మీద క్లిక్ చేస్తే, మీరు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే విధంగా పోలీసులు నిఘాపెడతారన్నారు. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టు పేరు సైబరు మోసగాళ్ళు అమాయకుల నుండి నగదు దోచుకుంటున్నారని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు వ్యవస్థలో డిజిటల్ అరెస్టులంటూ ఉండవన్నారు. ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారు, మీరు వంపిన పార్సిల్సో మాదక ద్రవ్యాలు, గంజాయి ఉన్నాయని, మీ పిల్లలు క్రిమినల్ కేసుల్లో ఇరుక్కున్నారని ఈడి, సిబిఐ, ఎన్ఐఎ వంటి పోలీసు విభాగాలు పేరుతో ఫోనులు చేసే వ్యక్తుల మాటలను నమ్మవద్దని కోరారు. అటువంటి వ్యక్తుల నుండి వచ్చే ఫోను కాల కు స్పందించ వద్దని, సహాయం కోసం దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ను సంప్రదించాలన్నారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు వాహనదారులు భద్రత నియమాలు పాటించాలన్నారు. ప్రతీ దిచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించా లన్నారు. హెల్మెట్ ధరించి ప్రమాదానికి గురైనా స్వల్ప గాయాలతో సురక్షితంగా ప్రాణాలతో బయటపడ వచ్చునని విద్యార్థినులకు మహిళా పిఎస్ ఇన్స్పెక్టరు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వుమన్ పిఎస్ ఎస్ఐ శిరీష, వుమన్ పోలీసు స్టేషను సిబ్బంది. శక్తి టీమ్స్, చైతన్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రబీ పంటలకు సరిపడా యూరియా సిద్ధం

జిల్లా వ్యవసాయాధికారి. వి.టి.రామారావు

విశాలాంధ్ర-విజయనగరం, కంటోన్మెంట్ : జిల్లా రబీ అవసరాలకు సరిపడా యూరియా సిద్ధంగా ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను, అన్ని పంటలకు అవసరమైన 26 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక రూపొందించిడం జరిగిందని, దీనిలో భాగంగా రబీకి స ఎరువులను సిద్ధం చేశామని తెలిపారు. సీజను ప్రారంభంలో ఈ ఏడాది అక్టోబరు 1 నాటికి 1,295 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభనిల్వగా అందుబాటులో ఉందని చెప్పారు. అక్టోబరు నుంచి డిసెంబరు చివరినాటికి జిల్లాకు మొత్తం 10,660 మెట్రిక్ టన్నుల అవసరం కాగా, ఇప్పటికే 8,058 మెట్రిక్ టన్నులను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని, ఈ నెలాఖరుకి ఇంకో 2,600 మెట్రిక్ టన్నులు జిల్లాకు రానున్నదని తెలిపారు. అక్టోబరు 1 నుంచి ఈ నెల 10వ తేదీవరకు జిల్లాలో సుమారు 5110 మెట్రిక్ టన్నుల యూరియాను విక్రయించడం జరిగిందన్నారు. ఈ నెలాఖరు వరకు 3,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా , ప్రస్తుతం 3,058 మెట్రిక్ టన్నులను యూరియాను ఆర్.ఎస్.కె లలో, మార్క్ ఫెడ్ గోదాములలో, రిటైల్/హోల్ సేల్, మరియు కంపెనీ గోదాములలో రైతాంగానికి అందుబాటులో ఉందని వివరించారు. జిల్లా లో ఇప్పటివరకు ఎటువంటి ఎరువుల కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. దేశీయంగా ఉన్న అన్నిఎరువుల కర్మాగారాల్లో ఉత్పత్తి జరుగుతోందని, అదేవిధంగా విదేశాలనుండి కూడా అవసరమైన యూరియా దిగుమతులు సంతృప్తి కరంగా జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే పంట కాలం లో కూడా యూరియా కు ఎటువంటి కొరత రాబోదని స్పష్టం చేశారు. జిల్లాకు ఎప్పటికప్పుడు విశాఖపట్నం పోర్టు నుండి , రైలు, రోడ్డు మార్గాల ద్వారా యూరియా సరఫరా జరుగుతోందని తెలిపారు. నూతనంగా రూపొందించి బడి, సాంకేతికంగా అభివృధి పరచిన నానోయూరియా, నానో డి.ఎ.పి ఎరువులను కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగినదని తెలిపారు. ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరు శాతం ప్రత్యామ్నాయంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సాహిస్తున్నాయని తెలిపారు. రైతులు ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు బస్తా పై ముద్రించిన ఎం. ఆర్. పి ధరలను చూసుకుని, దాని ప్రకారమే డబ్బులు చెల్లించాలని, తప్పని సరిగా డీలరు నుండి రసీదు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువుల కృత్రిమ కొరతనుసృష్టించినా, ఎరువులను మళ్లించినా, ఎంఆర్పి ధరల కంటే అధిక ధరకు విక్రయించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వారి లైసెన్స్ లను రద్దు చేయడంతోపాటు, ఎరువుల నియంత్రణ చట్టం 1985, ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేడీఎ తెలిపారు.

అబద్ధాల కోరూ ఎమ్మెల్యే..

మూడు కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తే కళ్ళు పోయాయా ? ఒక్కసారికే ఎమ్మెల్యే ....మరి గెలవదు. గెలిపించిన వారికే వెన్నుపోటు పొడిచింది.

ఘాటుగా విమర్శించిన వైకాపా మండల అధ్యక్షుడు పతివాడ

విశాలాంధ్ర-పూసపాటిరేగ: ఎమ్మెల్యేకు వాస్తవాలు తెలియదా ?మతిభ్రమించే మాటలాడు తుందా ?రాజకీయం చేతకాకపోతే మౌనంగా ఉండాలి తప్ప ఇలా బురదజల్లే మాటలు ఇకపై ఆడితే చూస్తూ ఊరుకోమని, తీగలాగితే డొంక మొత్తం కదులుదని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవికి పూసపాటిరేగ వైకాపా మండల పార్టీ అధ్యక్షులు, పతివాడ ఎంపీటీసీ అభ్యర్థి పతివాడ అప్పలనాయుడు హెచ్చరించారు. గురువారం పతివాడ గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన సిగ్మెంట్ పరిధిలో ఉన్న పెదపతివాడ, రాయుడుపేట, తమ్మయ్యపాలెం, బర్రిపేట తన హయాంలో సుమారు మూడు కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తే ఆ పనులు కళ్లకు కనబడలేదా అని తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు. మండల పరిషత్ నిధులతో పాటు, ఎన్ఆర్ఈజీఎస్, ఆర్.అండ్.బి, పంచాయతీరాజ్ నిధులతో స్మశాన వాటికలు కల్వర్టులు కాలువలు తాగునీటి ట్యాంకులు, పాఠశాల భవనాలు, ప్రహరీ గోడలు, స్మశాన వాటికలు, చెక్ డాంలు, కనెక్టివిటీ రహదారులకు గ్రావెల్, పెద్దపతి వాటిలో జగనన్న కాలనీలో 122 గృహాలు ఇలా ఒకటి ఏంటి చాలా రకాలుగా అభివృద్ధి చేస్తే మీ కళ్ళు బైర్లు కామ్మాయా అంటూ దుయ్యబట్టారు. మీరు వచ్చి 18 నెలల్లో ఏమి చేసారో చెప్పాలని, మీకు చేతనైతే నేను అభివృద్ధి చేసింది చూపించడానికి బహిరంగ చర్చకు నేను సిద్ధం మీరు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ఎదుటివారిని విమర్శించే ముందు వంద రోజుల్లో 100 పరిశ్రమలు తెస్తానని చెప్పిన నువ్వు ఎన్ని పరిశ్రమలు తెచ్చావో చెప్పాలంటూ సమావేశం సాక్షిగా నిలదీశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పతివాడ సూరిబాబు, పిన్నింటి నారాయణరావు, పతివాడ సత్యం, గనగళ్ళ అప్పలరాజు, అప్పలస్వామి, దారపు పైడయ్య, చిన్న రాములు, నీలాపు ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

సినీ తార నిధి అగర్వాల్ చేతుల మీదుగా రుక్మిణి సిల్క్స్ వస్త్రాలయం ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా కేంద్రంలో సినీతార నిధి అగర్వాల్ చేతుల మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన రుక్మిణి సిల్క్స్ వస్త్రాలయం గురువారం ప్రారంభించారు. సినీ పాటలకు స్టెప్పులు వేసి అలరించారు. అంతకు ముందు విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిధిగజపతిరాజు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మిలు జ్యోతీ ప్రజ్వలన చేసి వస్త్రాలయాన్నిప్రారంభించారు. ఇప్పటికే నెల్లూరు, ఖమ్మం జిల్లాల్లో విశేష ఆదరణ పొందుతున్న రుక్మిణీ శిల్క్స్ వస్త్రాలయం తాజాగా ప్రత్యేక ఆఫర్‌లతో వినియోగదారులకు అందుబాటు ధరల్లో వస్త్రాలు విక్రయించటంతో అన్యూహ స్పందన లభించింది. కార్యక్రమంలో ప్రత్యేక అతిధిగా పాల్గొన్న సినీతార నిధి అగర్వాల్ నాలుగు అంతస్తుల వస్త్రాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలు విక్రయించే రుక్మిణీ శిల్క్స్ వస్త్రాలయాన్ని ప్రతి ఒక్కరు సందర్శించాలని ఆకాంక్షించారు. రానున్న సంక్రాంతి వరకు కేవలం రూ. 34కే చీరలు, రూ.150కే పురుషుల షర్ట్స్ విక్రయాలతో పాటు ప్రత్యేక ఆఫర్‌లు చిన్న పిల్లలు వస్త్రాలు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. వస్త్రాలయం అధినేతలు జివి మురళి, జి.శ్రీనివాసులు మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో 30 ఏళ్ల అనుభవంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా మూడవ బ్రాంచ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. అతి తక్కువ ధరలకే ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందించటమే తమ లక్ష్యంగా పేర్కొన్నారు. తమ వస్త్రాలయంలో విక్రయించే వస్త్రాలన్నీ నేరుగా తీర్చిదిద్ది విక్రయిస్తామని, వ్యాపారంలో ఎటువంటి స్వలాభాపేక్ష లేదన్నారు. కేవలం వినియోగదారుల ఆదరణే తమ లక్ష్యమని, భవిష్యత్‌లో మరిన్ని జిల్లాల్లో వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. విజయనగరంలో ఏర్పాటు చేసిన వస్త్రాలయంలో చీరలు, ఫ్యాన్సీ చీరలు, హ్యాండ్లూమ్స్, లేడీస్ రెడిమేడ్ వేర్, పట్టు చీరు, లెహంగాస్, మెన్స్ అండ్ కిడ్స్ వస్త్రాలు లభ్యమవుతాయని , కుటుంభ సమేతంగా రానున్న సంక్రాంతి పండగ వేడుకకు అవసరమైన వస్త్రాలు కొనుగోలు చేసుకోవచ్చన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 సం.ల. జైలు, జరిమానా : ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పూసపాటిరేగ పోలీసు స్టేషను 2023.లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు పూసపాటిరేగ మండలం పెద పతివాడ గ్రామంకు చెందిన మైనపు హరీష్ (19 సం.లు)కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే. నాగమణి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 3,500/- లు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5,00,000/- మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించారని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. పూసపాటిరేగ మండలం పెదపతివాడ గ్రామంకు చెందిన మైనపు హరీష్ (19 సం.లు) 2023న అదే గ్రామంకు చెందిన ఒక మైనరు బాలిక (8 సం.లు)ను స్కూలుకు వెళుతున్న సమయంలో కిడ్నాప్ చేసి దగ్గరలో ఉన్న కొబ్బరి తోటలోకి ఎత్తుకొనిపోయి బాలాత్కారం చేసాడు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై పూసపాటిరేగ పోలీసు స్టేషనులో పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసారన్నారు. అనంతరం, అప్పటి విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. నిందితుడు మైనపు హరీష్ (19 సం.లు)పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 3,500/-లు జరిమాన విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5,00,000/- మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించారని తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున పోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం.ఖజానారావు వాదనలు వినిపించారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్థవంతంగా పని చేసిన డిఎస్పీ ఆర్.గోవిందరావు, సి.ఎం.ఎస్. హెచ్.సి. సిహెచ్. రామకృష్ణ, పూసపాటిరేగ కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎస్.రాంనివాస్, స్పెషల్ పిపి ఎం. ఖజానా రావులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

రామస్వామిపేటలో చోరీ: 5తులాల బంగారం మాయం

లివిశాలాంధ్ర - వేపాడ : - మండలంలోని రామస్వామిపేట గ్రామంలో దొంగలు మరోసారి తమ చేరాన్ని చూపించారు. బుధవారం ఉదయం సమయంలో గుర్తు తెలియని దొంగలు బెహరా ఈశ్వరరావు ఇంటిపై కన్నేశారు. ఇంటి తలుపుల తాళాలు తెరిచి లోపలికి ప్రవేశించిన దొంగలు ఇనుప బీరువా పగులగొట్టి అందులో ఉన్న 5 తులాల బంగారాన్ని అపహరించి పరారయ్యారు. ఈ ఘటనపై బెహరా ఈశ్వరరావు కుమారుడు శంకరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లంపూడి ఎస్.ఐ ఎన్.సుదర్శన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.